**COMMUNIST PARTY OF INDIA (MARXIST)**

**ANDHRA PRADESH COMMITTEE**

M.B.BHAVAN, 1-1-60/2,RTC X ROADS, HYDERABAD-20

☎ 040-27665011, 27665012, Fax: 040- 27601001

E-mail: email@cpimap.com

తేది: 02.12.2011.

**శ్రీ ఎన్. కిరణ్‌కుమార్‌రెడ్డి గారు,**

గౌరవ ముఖ్యమంత్రి,

ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వం,

హైదరాబాద్.

ప్రచురణార్థం: ఈరోజు ముఖ్యమంత్రి గారికి వ్రాసిన మెమోరాండాన్ని ప్రచురణార్థం విడుదల జేస్తున్నాం. – జె. జయరాం, ఆఫీస్ కార్యదర్శి

**విషయం:** తిరుమల–తిరుపతి దేవస్థానములో దీర్ఘకాలికంగా పెండింగ్‌లో వున్న సమస్యల పరిష్కారం గురించి...

ఆర్యా !

టిటిడి పరిధిలో దాదాపు 8వేల మంది కాంట్రాక్టు కార్మికులు, ఉద్యోగులు విధులు నిర్వర్తిస్తున్నారు. వీరందరికి రాష్ట్ర ప్రభుత్వం ఈ ఏడాది సంక్రాంతి కానుకగా ప్రకటించిన జి.ఓ.నెం:3 ప్రకారం వేతనాలు పెంచాలని టిటిడి బోర్డు 18.07.2011 తేదీన నిర్ణయం చేసింది. ట్రాన్స్ పోర్టు విభాగంలో ఇప్పటికే జి.ఓ.నెం:3ని అమలు పరుస్తున్నారు. ఒక విభాగంలో ఇప్పటికే అమలులో ఉండగా మిగిలిన విభాగాలలో సైతం అమలు పరచకుండా ఎలా అమలు పరచాలో తెలపమని రాష్ట్ర ప్రభుత్వానికి టిటిడి యాజమాన్యం లేఖ రాసి చేతులు దులుపుకున్నది. జి.ఓ.నెం: 3 ప్రకారం వేతనాలు పెంచి, పెరిగిన ధరల నేపథ్యంలో తమ కుటుంబాలను ఆదుకోవాలని గత 11 నెలలుగా కాంట్రాక్టు కార్మికులు, ఉద్యోగులు విజ్ఞప్తులు చేస్తున్నా, ఇప్పటివరకు యాజమాన్యం వేతనాలు సవరించలేదు. దయచేసి ఈ పేద వారిని ఆదుకోవాలని కోరుతున్నాను.

2004వ సంవత్సరములో టిటిడి అటవీ కార్మికులను అక్రమంగా తొలగించారు. ఈ కార్మికులకు ఉపాధి కల్పించాలని టిటిడిలో గత 3 బోర్డులు 3 సార్లు తీర్మానాలు చేశాయి. అయినా వారికి ఉపాధి లభించలేదు. దయచేసి వీరి న్యాయమైన కోర్కెను పరిష్కరిస్తారని కోరుతున్నాను.

తిరుమల మాస్టర్ ప్లాన్ అమలలో భాగంగా నిర్వాసితులైన వారికి పునరావాసం కొరకు 23 ఏళ్లుగా ఎదురుచూస్తున్నారు. వారిలో అత్యధికులకు ఇటీవల అవుట్‌సోర్సింగ్ ఉద్యోగాలు ఇచ్చారు. వృద్ధాప్యం, అంగవైకల్యం, అనారోగ్యం ఉన్నవారి కుటుంబాలలోని వారికి ఉపాధి కొరకు షాపులు (లేదా) లైసెన్సులు అందించి వారి కుటుంబాలను ఆదుకోవలసినదిగా కోరుతున్నాను.

తిరుమల క్యూ కాంప్లెక్స్ వెండార్ కార్మికులుగా ఏళ్ల తరబడి పనిచేసి తొలగించబడిన వారిలో మెజారిటీ కార్మికులకు అవుట్‌సోర్సింగ్ పనులు ఇప్పించి ఆదుకున్నారు. వృద్ధులైన వారి పిల్లలకు ఉపాధి కల్పిస్తామని 40 మందిని పెండింగ్‌లో ఉంచారు. వీరికి ఉపాధి కల్పించాలి. తిరుపతి 2వ సత్రంలో నివాసముంటున్న తిరుమల నిర్వాసితులు 2004వ సంవత్సరంలో తిరుపతికి తరలించబడ్డారు. వీరికి ఉపాధి, ఇంటి నిర్మాణంగావిస్తామని యాజమాన్యం చెప్పింది. గత 7 సం॥లుగా 2వ సత్రం నిర్వాసితుల సమస్యను పరిష్కరించలేదు.

పై పేరొన్న వారి సమస్యల గురించి ఇప్పటికి మూడు బోర్డులు చర్చించి తీర్మానాలు చేశాయి. ప్రస్తుత స్పీకర్ నాదెండ్ల మనోహర్ గారు ఛైర్మన్‌గా శాసన సభ కమిటి (ఫిర్యాదుల కమిటి) తిరుపతి పర్యటనలో పై వారి సమస్యలను పరిష్కరించాలని ఆదేశాలు జారీ చేసింది. గత జెఇఓ (ఐఎఎస్) యువరాజ్ కన్వీనర్‌గా ముగ్గురు బోర్డు సభ్యులతో సబ్ కమిటి పరిశీలన జరిపి వీరికి న్యాయం చేయాలని నిర్ణయించింది. అయినప్పటికీ పనివారికి న్యాయం జరగలేదు. అందువలన తమరు జోక్యం చేసుకొని సమస్యలు పరిష్కరించమని టిటిడి యాజమాన్యాన్ని ఆదేశించాలని కోరుతున్నాను.

ఇట్లు

(సంతకం)

**(బి.వి. రాఘవులు)**

రాష్ట్ర కార్యదర్శి

<u>దీని నకలు:</u>

1. **శ్రీ కనుమూరి బాపిరాజు,టిటిడి ఛైర్మన్, తిరుమల**
2. **శ్రీ ఎల్ వి సుబ్రమణ్యం, కార్యనిర్వహణాధికారి, టిటిడి, తిరుపతి.**